# GHOST STORY

## మహావాది హనుమంత రాయులు

అది 1879 సంవత్సరం...

ఫ్రాన్స్‌లో బ్రిటిషు రాయబారిగా పని చేస్తున్న లార్డ్ డఫరిన్, ఐర్లండ్‌లోని తన మిత్రుడితో సెలవులు గడపటానికి వచ్చి ఉన్నాడు.

అది ఒక విలాసవంతమైన భవనం. విందు వినోదాలతో రేయింబగళ్ళు అక్కడ కాలక్షేపం జరుగుతున్నది...

ఒక రోజు రాత్రి...

లార్డ్ డఫరిన్, గాఢ నిద్రలోంచి హఠాత్తుగా మేల్కొన్నాడు. నిద్రలో అతడికేదో కలవచ్చింది. కాని ఎంత ప్రయత్నించినా దాని వివరాలు అతడికి గుర్తురావడం లేదు. పక్కమీద కూర్చుని అతడు కొద్ది సేపు అన్‌జీగా కదిలాడు. నిద్దరావంలేదు.సడన్‌గా అతడికి బయట గార్డెన్లో ఎవరో తిరుగుతున్నట్లుగా అనుమానం కలిగింది. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ కిటికీ దగ్గరకు వెళ్ళి బయటకు చూసాడు.

బయట చంద్ర కాంతిలో నిద్రిస్తున్న ప్రకృతి మసక మసకగా కనిపిస్తున్నది. ఆ నిశ్శబ్ద నిశీధిలో కీమురాళ్ళ రొద తప్ప మరేమీ వినిపించటంలేదు. హఠాత్తుగా అతడి కంట బడిన ఒక దృశ్యం అతడ్ని భయకంపితుడ్ని చేసింది. చంద్రకాంతిలో ఒక వ్యక్తి ఒక పెద్ద శవపేటికను వీపుమీద మోసుకుంటూ గార్డెన్‌లో వెళుతున్నాడు. అయితే డఫరిన్ బాగా ధైర్యశాలి. క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా అతడు తలుపు తెరుచుకుని బయటకు వచ్చాడు.

''ఏయ్!... ఎవర్నువ్వు? ఆ శవపేటికలో ఏముంది?''

శవపేటికను మోస్తూ ముందు వెళుతున్న వ్యక్తి గిరుక్కున వెనుదిరిగాడు. పెట్టె బరువు మూలంగా కిందకు వాలిఉన్న తలను నెమ్మదిగా పై కెత్తాడు. లార్డ్ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు.

ఆ వ్యక్తి దవడ ఎముకలు చర్మాన్ని చీల్చుకొని బయటకు కనిపిస్తున్నాయి. అతడి ముఖం మీద, శరీరం మీద చర్మం ఎండి, పాలిపోయింది. ఒక అస్తి పంజరాన్ని చర్మంతో కప్పినట్లుగా ఉంది అతడి రూపం. తొలి చూపులోనే 'డఫరిన్'కు వంట్లో రక్తం గడ్డకట్టినట్లనిపించింది. అయితే ఇది కొద్ది క్షణాలు మాత్రమే... ధైర్యాన్ని కూడగట్టుకొని మళ్ళీ గద్దించాడు 'డఫరిన్'.



"ఇంతరాత్రివేళ ఈ పెట్టె నెక్కడికి తీసుకుపోతున్నావ్?".

అయితే ఆ ప్రశ్నకు జవాబివ్వకుండా, ఆ వ్యక్తి వేగంగా డఫరిన్ వైపుకు దూసుకొచ్చాడు ఆశ్చర్యంగా అతడి శరీరం, డఫరిన్ దేహం గుండా అవతలకు దూసుకు పోయింది. చుట్టూ పరీక్షగా చూసాడు డఫరిన్. ఎవరూ కనిపించలేదు. ఆ అనుభవం అతడికి నమ్మశక్యం కాలేదు. తెల్లవారిన తరువాత ఫ్రెండ్స్‌తో చెప్పాడు. భూత ప్రేతాలకు సంబంధించిన నిపుణులు, కలలకర్థం చెప్పగల వాళ్ళు రప్పించబడ్డారు. కాని ఒక్కరు కూడా జరిగిన సంఘటనకు వివరణ ఇవ్వలేక పోయారు. క్రమంగా దాన్ని మర్చిపోయ్యాడు డఫరిన్...

నాలుగు సంవత్సరాలు గడిచాయి.

పారిస్‌లోని గ్రాండ్ హోటల్‌లో జరుగుతున్న ఒక 'రిసెప్షన్'కు అతిథిగా వెళ్ళాడు లార్డ్‌డఫరిన్. అతడి వెంట పర్సనల్ సెక్రటరి, అసిస్టెంటు, ఆర్డర్లీ ఉన్నారు. పైకి వెళ్ళటానికి లిఫ్ట్‌ను సమీపించాడు డఫరిన్. సడన్‌గా అక్కడి అడుగులు బయటనే ఆగిపొయ్యాయి. లిఫ్ట్‌నడిపే వ్యక్తి మొహం లోకి ఆశ్చర్యంగా చూసాడు లార్డ్. నాలుగు సంవత్సరాల క్రితం ఐర్లండ్‌లో రాత్రిపూట గార్డెన్‌లో శవపేటికను మోసుకుంటూ వెళ్ళిన వ్యక్తి మొహం గుర్తుకొచ్చింది. విచిత్రంగా లిఫ్ట్‌మేన్ మొహం కూడా అదే విధంగా ఉంది. అవును!... ఇతడ్నే ఆ రాత్రి గార్డెన్‌లో చూసాను దృఢంగా విశ్వసించాడు డఫరిన్. వెంటనే అతడు తన సెక్రటరికి, అసిస్టెంటుకు తనగత అనుభవాన్ని వివరించటం మొదలుపెట్టాడు.

ఈలోపల మిగిలిన వ్యక్తులతో లిఫ్ట్ పైకి వెళ్ళిపోయింది. లార్డ్ డఫరిన్ మటుకు తన బృందంతో బయటనే మిగిలి పొయ్యాడు. కొద్ది నిముషాలు గడిచాయి...

'ధన్' అన్న శబ్దంతో హోటల్ కంపించి పోయింది. ఏం జరిగిందో అర్థం కాక జనం భయంతో చెల్లా చెదరయ్యారు. వాస్తవం ఏమిటంటే, లిఫ్ట్ ఐదవ అంతస్తును చేరుకోగానే దానికి అమర్చి ఉన్న ఐరన్ రోప్స్ తెగిపోయి, లిఫ్ట్ శరవేగంతో కిందికి జారిపోయి నేల మీద కూలిపోయింది. లిఫ్ట్‌లోని వ్యక్తులందరూ దారుణంగా మరణించారు. విషయం తెలియగానే 'డఫరిన్' లిఫ్ట్ కూలిపోయిన ప్రదేశానికి చేరుకున్నాడు. తెగిపోయిన అవయవాలు, చితికిపోయిన శరీ రాలు, రక్తపు మడుగులతో ఆ ప్రదేశం భీభత్సంగా తయారైంది. అధికారులు, హోటలు ఉద్యోగులు శిధిలాల నుండి శవాలను బయటకు తరలిస్తున్నారు. లార్డ్ డఫరిన్ తనను చూసిన లిఫ్ట్‌మేన్ కోసం వెతికాడు. కాని ఆశ్చర్యంగా ఆ శవాలతో అతడి శరీరం కనిపించలేదు. ఈ ప్రమా దం మీద జరిగిన విచారణలో, అసలు లిఫ్ట్‌మేన్ ఆ రోజు సెలవులో ఉన్నట్లు తేలింది. అటువంటప్పుడు ప్రమాదం జరిగిన రోజు లిఫ్ట్ నడిపిన వ్యక్తి ఎవరు? ఈ సంఘటన జరగబోయే ప్రమాదం గురించి లార్డ్ డఫరిన్‌కు భూతాలు ముందుగా చేసిన హెచ్చరికగా అందరూ భావించారు. బ్రిటీషు సొసైటి ఆఫ్ సైకిల్‌లా రీసెర్చికి చెందిన రిఫరెన్సు పుస్తకాల్లో ఈ సంఘటన అంతుపట్టని ఒక మిస్టరీగా వర్ణించబడింది.

## జాకీ (అ)మలిన శృంగారం

జాకీ షరీఫ్‌కి అమలిన శృంగారం (ప్లేటోనిక్ లవ్) మీద నమ్మకం లేదట! 'స్త్రీలతో అమలిన శృంగారం అనేది నావల్లకాదు... ఒకవేళ ఎవరైనా అలా చేయగలమంటేనే చేస్తే నమ్మను' అని కొట్టిపారేశాడు కూడా!




రూ. 1,00,000 విలువైన బహుమతులు పొందండి.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి: టెలివిజన్,

కన్సొలేషన్ బహుమతులు: కెమెరా, టు-ఇన్-వన్ ట్రాన్సిస్టర్. మ్యూచువల్ బెనిఫిట్ స్కీమ్ క్రింద.

ఒక పోస్టు కార్డుపై ఇక్కడ చూపినట్లు 9 గళ్ళను గీయండి. 2 నుంచి 10 వరకు అంకెలను ఉపయోగిస్తూ ఎటు కూడినా 18 వచ్చేటట్లుగా గళ్ళు నింపండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను పోస్టు కార్డుపై 7 రోజుల్లో పంపండి.

| | | |
|---|---|---|
| 4 | 9 | 2 |
| 3 | 5 | 7 |
| 8 | 1 | 6 |

EAGLE ENTERPRISES (T-I) POST BOX NO. 9601, NEW DELHI-100 058